క్లుప్తంగా

పత్తి పంటపై రైతులకు అవగాహన



ఫిరంగిపురం: మండలంలోని కండ్రిక గ్రామంలో శుక్రవారం పత్తి పంటలో మెలకువలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జనసీ సీడ్స్ ఎండీ జీఎస్‌వీ మల్లికార్జున్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను తట్టుకునే విధంగా విత్తనాలు రూపొందించామని దిగుబడి అధికంగా వస్తుందని చెప్పారు. అనంతరం అధిక దిగుబడి సాధించిన రైతులు చెన్న కేశవరావు, జి.హరిబాబులను సన్మానించారు. కార్యక్రమంలో డి.శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వరరావు, నాదెండ్ల, సత్తెనపల్లి, ఫిరంగిపురం మండలాల రైతులు పాల్గొన్నారు.

మహంకాళి అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి వితరణ



తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండలం కంఠంరాజు కొండూరు గ్రామంలో వేంచేసి ఉన్న మహంకాళీ అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి మంగళగిరికి చెందిన తిరుమలశెట్టి శ్రీనివాసరావు రూ.1,01,116 ఆలయ కార్యనిర్వహణాధికారి చినవెంకటరెడ్డికి శుక్రవారం అందజేశారు. ఈఓ మాట్లాడుతూ ఈ విరాళాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమంలో దాత పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టీ మెంబర్లు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి ఆపరేషన్‌కు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.5.30లక్షలు



మందడం(తాడికొండ): పుట్టు మూగ, చెవుడు సమస్యతో బాధపడుతున్న బాలిక ఆపరేషన్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.5.30 లక్షలు మంజూరు చేశారు. తుళ్లూరు మండలం మందడం గ్రామానికి చెందిన పులి విజయ్ కుమార్తె స్వాతి పుట్టుకతో చెవుడు, మూగ కాగా కాక్లియర్ ఆపరేషన్ చేస్తే వినపడుతుందని డాక్టర్లు సూచించారు. ఆర్థిక స్థోమత లేకపోవడంతో సమస్యను బాపట్ల ఎంపీ నందిగం సురేష్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సీఎం సహాయ నిధి నుంచి రూ.5.30 లక్షలు, ఎంపీ నందిగం సురేష్ వ్యక్తిగతంగా రూ.50 వేలు నగదు వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీ వ్యక్తిగత కార్యదర్శి బేతపూడి రాజేంద్ర చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బేతపూడి సల్లోమాన్, గద్దం ప్రదీప్, బేతపూడి వికాస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్యం ద్వారానే తెగుళ్ల నివారణ

జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ పి రామాంజనేయులు



తాడికొండ: పత్తి పంటలో సమగ్ర యాజమాన్యం ద్వారానే తెగుళ్లు నివారించవచ్చని జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ పి రామాంజనేయులు అన్నారు. తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో నిర్వహించిన పొలం బడి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాట్స్ సెంటర్ శాస్త్రవేత్తలు శ్రీలత, వాణి, ఏవో రాజవంశీలతో కలిసి గ్రామంలోని పలు పంట పొలాల్లో పత్తి పంటను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ నాణ్యమైన పంట దిగుబడికి సమగ్ర యాజమాన్య పద్ధతులు తప్పనిసరిగా పాటించాలన్నారు. అందులో భాగంగా సేంద్రియ ఎరువుల వాడకం, పచ్చిరొట్ట, జీవన, వానపాముల, పశువుల ఎరువులు వాడకం వలన సూక్ష్మజీవుల సాంద్రత ఎక్కువగా ఉండటం వలన నేల ఆరోగ్యంగా ఉంటుందన్నారు. పత్తి పంటలో పచ్చదోమ, తెల్లదోమ, గులాబీ రంగుకాయ తొలిచే పురుగుల నివారణకు అవసరమైన యాజ మా న్య పద్ధతులు, మందుల పిచికారీ విధానం తెలియజేశారు. మండల వ్యవసాయాధికారి కె శ్రీరంజని, విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ ఎ సాయి రైతులు పాల్గొన్నారు.

ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో తనిఖీలు

వడ్డమాను గ్రామంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలలో మండల వ్యవసాయాధికారి శ్రీరంజని శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. లైసెన్స్ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి రైతులకు తప్పనిసరిగా బిల్లులు చెల్లిస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ అధీకృత డీలర్ల వద్ద మాత్రమే పురుగుమందులు, ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు.

సరస్వతీ నమస్తుభ్యం

- కొనసాగుతున్న దసరా ఉత్సవాలు
- భక్తిశ్రద్ధలతో పూజలు



తాడేపల్లి బొమ్మల మండపం సెంటర్‌లోని శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్‌తోపాటు, దుగ్గిరాల మండలంలోని పలు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. మూలా నక్షత్రం సందర్భంగా గురువారం అమ్మవారు సరస్వతీదేవీగా దర్శనమిచ్చారు. విశేష పూజలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

తాడేపల్లి బొమ్మల మండపం సెంటర్‌లో....

తాడేపల్లి బొమ్మల మండపం సెంటర్‌లో వేంచేసిన ఉన్న గంగా బాలత్రిపుర సుందరీదేవి శ్రీ రాజరాజేశ్వరిదేవి సమేత శ్రీ త్రిపుర తాండవేశ్వరస్వామి ఆలయంలో వేంచేసి ఉన్న అమ్మవారికి మూలా నక్షత్రం సందర్భంగా శుక్రవారం సరస్వతీదేవి అలంకారం చేసి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మోరంపూడిలో....

దుగ్గిరాల మండలం మోరంపూడి గ్రామంలో భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాల్లో భాగంగా జై గణేష్ యూత్ ఆధ్వర్యంలో 6వ రోజు షష్ఠితిథి, మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని సరస్వతీ అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దుగ్గిరాల కంఠంరాజు కొండూరులో....

దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరులో వేంచేసిన ఉన్న మహంకాళీ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి ఆశ్వీయుజ శుద్ధ షష్ఠి మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీదేవి అలంకారం చేసి భక్తులకు దర్శనమిచ్చారని ఆలయ కార్యనిర్వహణాధికారి చినవెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టీ మెంబర్లు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ అమ్మ దేవస్థానం

నగర పాలక సంస్థ పరిధిలోని పోలకంపాడులో వేంచేసి ఉన్న వినుకొండ అంకమ్మవారం దేవస్థానంలో అమ్మవారికి 6వ రోజు శుక్రవారం సరస్వతీదేవి అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు సరస్వతీ పూజలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఉండవల్లిలో...

ఉండవల్లి సెంటర్‌లో గణేష్‌యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి శ్రీసరస్వతీదేవిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్గించారు.

విజయకీలాద్రిపై.....

సీతానగరం విజయకీలాద్రిపై వేంచేసి ఉన్న అమ్మవారికి త్రిదండి చిన్న జీయర్‌స్వామి, అహోబిల రామాను జీయర్‌స్వామి వార్ల ప్రత్యక్ష పర్యవేక్షణలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా నవ కలశ స్నపనం, తిరుమంజన సేవ, అమ్మవారికి సహస్ర నామార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

మంగళగిరి: నగరంలో దసరా నవరాత్రుల మహోత్సవాలు శోభాయమానంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం నగరంలోని ఆలయాలలో శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారు వివిధ ఆలయాలలో శ్రీ సరస్వతి అలంకారాలలో భక్తులకు దర్శనమివ్వగా పలు ఆలయాలలో మూలా నక్షత్రం సందర్భంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. సరస్వతి అమ్మ వారిని భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నగరంలో వేంచేసి వున్న శ్రీలక్ష్మీనసింహస్వామి వారి ఆలయంలో వేంచేసి వున్న శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారు శ్రీ సరస్వతిదేవి అలంకారంలో, శివాలయంలో గాయత్రిదేవిగా, పాతమంగళగిరి కనకదుర్గానగర్‌లో శ్రీ సరస్వతి దేవిగా, కాళీమాత ఆలయంలో సరస్వతిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమివ్వగా భక్తులు అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.



శ్రీ సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిస్తున్న కాళీమాత అమ్మవారు



సరస్వతీదేవి అలంకారంలో మహంకాళి అమ్మవారు



సరస్వతి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్న రాజ్యలక్ష్మి అమ్మవారు



పోలకంపాడు వినుకొండ అంకమ్మవారి దేవస్థానంలో పూజలు



ఆలయంలో మూలా నక్షత్రం సందర్భంగా అక్షరాభ్యాసం చేస్తున్న అర్చకులు

ప్రజల ఆరోగ్యానికి రక్ష..జగనన్న ఆరోగ్య సురక్ష

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా



సురక్ష కిట్లు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, కత్తెర సురేష్‌కుమార్

మేడికొండూరు: రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిని తిరిగి గెలిపించుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనిక్రిస్టినా పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పేరేచర్లలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం వైఎస్.జగన్ ప్రజల ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. కుల, మత, ప్రాంతం, పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నారన్నారు. కార్పొరేట్ వైద్యం ప్రతి ఇంటి వద్దకు తీసుకొచ్చి మెరుగైన వైద్య సేవలు అందిస్తూ మందులు పంపిణీ చేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ మాట్లాడుతూ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రజలకు మందులు, కళ్లజోళ్లు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కందుల సిద్ధయ్య, ఎంపీపీ మన్నవ స్వప్న రాజేష్, మండల కన్వీనర్ తాళ్లూరి వంశీకృష్ణ, గ్రామ అధ్యక్షుడు షేక్ సుభాని, వైస్ ఎంపీపీ భవనం రాజశేఖరరెడ్డి, ఎంపీడీవో ప్రభాకరరావు, తహసీల్దారు శ్రీనివాసశర్మ, జి.రాంబాబు, ముత్యాల బాలస్వామి, అర్జునరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బాజీ, సొసైటీ చైర్మన్ షేక్ గాలీబ్, ఏసీఎస్ కన్వీనర్ అబ్బార్ పాల్గొన్నారు.

మంగళగిరి: ప్రజలు ఆరోగ్య వంతులుగా ఉన్నప్పుడే సమాజంతోపాటు కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని నమ్మిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శాశ్వతంగా ఆరోగ్యాన్ని అందించేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యాలకు శాశ్వత రక్షగా నిలుస్తుందని కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ హేమమాలిని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగర పరిధిలోని పెదవడ్లపూడి వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని హేమమాలిని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రతి కుటుంబానికి ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు వారికి అవసరమైన ఉచిత మందులు పంపిణీతోపాటు మరింత మెరుగైన చికిత్స అవసరమైన వారిని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ఉన్న ఆసుపత్రులకు లేదా ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షతో స్థానికంగానే అన్ని రకాల వైద్య పరీక్షలు, మందులు అందుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరాజు, మలేరియా డాక్టర్ శ్రీమన్నారాయణ, డాక్టర్ రమేష్, పంచాయతి కార్యదర్శి సీతామహాలక్ష్మి, వైద్య ఆరోగ్యశాఖ ఏఎన్‌ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

తాడేపల్లిరూరల్: ప్రజా ఆరోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోషరూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ అన్నారు. దుగ్గిరాల మండలం పెనుమూలి జిల్లా పరిషత్ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఎంపీపీ సంతోషరూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు అరుణ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలకు వేలాదిగా ప్రజలు తరలి వచ్చి ఆరోగ్య సమస్యలు తెలియజేసి వైద్యపరీక్షలు చేయించుకుంటున్నారని అన్నారు. గ్రామంలో 846 కుటుంబాలను సర్వే చేశారని, సుమారు 1000 మంది దాకా వచ్చి వైద్యపరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు అందుకున్నారని తెలిపారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించి పౌష్టికాహార కిట్లు అందజేశారు. వృద్ధులు, విద్యార్థులకు ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లేశ్వరి, వైద్యులు ప్రభాకర్, శివ, తాజుద్దీన్, అబ్దుల్ రెహమాన్, ఇందిర, వివి కర్ణ, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, సర్పంచ్ కొరిటాల పద్మావతి, ఎంపీటీసీ సభ్యులు షేక్ సల్మా, పంచాయతీ కార్యదర్శి బాపయ్యచౌదరి, సూపర్‌వైజర్ వాణి, వైఎస్సార్ సీపీ నాయకులు కొరిటాల సురేష్, గరికె రమేష్, బి.రాంబాబు, కోటి ప్రకాష్, శేషిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

ఫిరంగిపురం: రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని రేపూడి గ్రామంలో ఫిరంగిపురం పీహెచ్‌సీ ఆధ్వర్యాన శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. సురేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి న్యాయం జరగాలనే సిద్ధాంతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కష్టాలు గమనించిన వ్యక్తి అని ప్రజాసంక్షేమం కోసం ఎన్నో వ్యయప్రయాసల కోర్చి పథకాలు అమలు చేస్తున్నాడన్నారు. పరీక్షలు చేయించుకున్న వారితో మాట్లాడారు. మందులు అందజేసే విధానం పరిశీలించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్‌లో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని రుచిచూశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, ఎంపీపీ షేక్ షహేలానర్గీస్, సర్పంచులు చిట్టా అంజనీదేవి, డి.మెల్కియా, పి.వెంకటప్పారెడ్డి, జి.నాగమల్లేశ్వరి, మస్తాన్‌వలి, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ జి.చంద్రం, పాలపాటి రఘు, పి.జేమ్స్ ఇన్నయ్య, చిట్టా బాపూజీరెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, పి.జోసఫ్, ఖాజావలి, చేవూరి రామమోహన్‌రెడ్డి, ఎం.సుధాకరరెడ్డి, డి.నరేంద్రకుమార్, టి.కృష్ణ, శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ పద్మనాభుడు, ఎంపీడీవో డి.అనూరాధ, కార్యదర్శి గజేంద్ర, కోటేశ్వరనాయక్, బి.మధు, ఎస్.రాజు, వైద్యులు యానీగ్రేస్, పి.ఎస్తేరురాణి, భీమేష్‌నాయక్, వెంకట్, సీహెచ్‌వో వెంకటరమణ, హెచ్‌వీ అన్నమేరి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశాలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



మందుల కిట్లు అందజేస్తున్న సురేష్‌కుమార్, జెడ్పీటీసీ కత్తిరేణమ్మ, ఎంపీపీ షహేలానర్గీస్



కరపత్రాలను రోగులకు అందజేస్తున్న అడిషనల్ కమిషనర్ హేమమాలిని, ఏసీ లక్ష్మీపతిరాజు



గర్భిణులకు పోషకాహార కిట్లను అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యురాలు

దూదేకులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం ఇవ్వాలి

నూర్‌బాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం నేత షేక్ జాన్ సైదా

తాడేపల్లిరూరల్: రానున్న ఎన్నికల్లో దూదేకుల ముస్లింలకు చట్టసభల్లో రాజకీయ పార్టీలు ప్రాధాన్యం కల్పించాలని నూర్‌బాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం నేత షేక్ జాన్ సైదా డిమాండ్ చేశారు. శుక్రవారం తాడేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ పార్టీ అయితే దూదేకుల ముస్లింలకు టికెట్లు ఇచ్చి ప్రోత్సహిస్తుందో ఆ పార్టీకి రాష్ట్రంలో ఉన్న దూదేకులు మద్దతు తెలుపుతారని అన్నారు. రాష్ట్రంలో 10 శాతం ముస్లిం జనాభా ఉంటే అందులో 4 శాతం దూదేకుల ముస్లింలు ఉన్నారని తెలిపారు. 20 లక్షల జనాభా కలిగిన నూర్‌బాషాలను అన్ని రాజకీయపార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించే సత్తా ఉన్నవారు తమ కులంలో అనేకమంది ఉన్నారని, రాజకీయ పార్టీలు ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 29వ గుంటూరులో ఆంధ్ర ముస్లిం కాలేజి గ్రౌండ్‌లో జరగనున్న బహిరంగ సభకు దూదేకుల ముస్లింలు తరలి రావాలని పిలుపునిచ్చారు.

పెండింగ్ పనులు సకాలంలో పూర్తిచేయాలి

తాడికొండ: జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణం, తాగునీటి సమస్య పరిష్కారానికి కొనసాగుతున్న జల్ జీవన్ మిషన్ పనులు, సీసీ రోడ్లు, డ్రెయిన్‌ల నిర్మాణం, సచివాలయాలు, ఆర్‌బీకేల నిర్మాణం ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ఇంజినీరింగ్ విభాగం అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ సూచించారు. గుంటూరులోని తాడికొండ నియోజకవర్గ కార్యాలయంలో పలు విభాగాల ఇంజినీరింగ్ శాఖలతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు ఏ దశలలో ఉన్నాయని ఆరా తీశారు. జల్ జీవన్ మిషన్ పనులు కొనసాగుతున్న తీరును తెలుసుకుని సచివాలయాలు, ఆర్‌బీకేలు ఏఏ దశలలో ఉన్నాయని, త్వరితగతిన పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు. సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణ తాగు నీటి విభాగం డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)
- అవకాశం ఉన్నచోట రోడ్డు విస్తరణలు చేస్తున్నాం
- ఇప్పటం ప్రధాన రహదారికి 1.70 కోట్లు ఖర్చుచేశాం



ఇప్పటంలో బీటీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు

తాడేపల్లిరూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అన్నారు. శుక్రవారం మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఇప్పటంలో ప్రధాన రహదారి నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆర్కే ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్ సీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవితో కలసి పరిశీలించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నగర పాలక సంస్థకు రూ.130 కోట్లు కేటాయించారని, కార్పొరేషన్ పరిధిలో రోడ్ల వెంబడి ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకున్న వారికి అర్హులైన వారికి ప్రత్యామ్నాయం చూపించి రహదారి విస్తరణ పనులను చేస్తున్నామని, ఒక్క ఇప్పటం గ్రామంలో రూ.1.70 లక్షల నిధులు కేటాయించి బీటీ రోడ్ నిర్మాణంతోపాటు డివైడర్ ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ పూర్తిచేశామని, ఇప్పటంలో డ్రెయిన్‌ల కోసం రూ.80 లక్షలు ఖర్చు చేశామని అన్నారు. నియోజకవర్గంలో కొంత మంది ప్రతిపక్ష నాయకులు జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక విమర్శిస్తున్నారని, గతంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను వారు పరిశీలించవచ్చని అన్నారు. ప్రతిపక్షాల విమర్శలు పట్టించుకోకుండా ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్, వైఎస్సార్ సీపీ రూరల్ అధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి, వైఎస్సార్ సీపీ గ్రామ నాయకులు లచ్చి వెంకటేశ్వర్లు, బ్రహ్మారెడ్డి, లచ్చి తులసీదాస్, గాజుల లక్ష్మీనారాయణ, గాజుల నరేష్ పాల్గొన్నారు.

నేటి నుంచి స్విమ్మింగ్ పూల్‌లో ట్రయల్ రన్

మంగళగిరి: నగరంలోని ఆత్మకూరు గుంటూరు చానల్ వద్ద తాగునీటి పథకం ఆవరణ(వైఎస్సార్ క్రీడా ప్రాంగణం)లో నూతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్ శనివారం ఉదయం 7గంటల నుంచి ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్‌లో తొలుత పది రోజులపాటు ట్రయల్ రన్ నిర్వహించి అనంతరం కార్పొరేషన్ నిబంధనల మేరకు ఉదయం, సాయంత్రం వేలల్లో నగర ప్రజలు స్విమ్మింగ్ నిర్వహించుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు పురుషులకు, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు మహిళలు శిక్షణ తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు గంజి చిరంజీవి, పట్టణ కన్వీనర్ ఆకురాతి రాజేష్, పట్టణ జేసీఏ కన్వీనర్ ఎండీ ఫిరోజ్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేసేందుకు కృషి



మాట్లాడుతున్న ఎంపీపీ షేక్ షహేలానర్గీస్

ఫిరంగిపురం: ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ షేక్ షహేలానర్గీస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ శాఖల పనితీరు, ప్రభుత్వం చేపట్టిన పథకాల ప్రయోజనాలు వివరించారు. నుదురుపాడు పీహెచ్‌సీ వైద్యురాలు యానీగ్రేస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మండలంలోని 13 గ్రామాల్లో ఇప్పటివరకు నిర్వహించామని చెప్పారు. ఎంఈఓ మహబూబ్ సుభానీ మాట్లాడుతూ బడిబయట పిల్లల వివరాలు ఆ యా గ్రామాల వారు తెలియజేస్తే వారిని పాఠశాలల్లో చేర్పిస్తామన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో పి.ప్రసూన మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుంచి గర్భిణులు, బాలింతలకు పోషక విలువలతో కూడిన ఆహారం ఇంటివద్దకే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఏపీఎం సుజాత మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ పోషక విలువలతో కూడిన ఆహారం అందేలా చేసేందుకు ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, తహసీల్దార్ పద్మనాభుడు, ఎంపీడీఓ డి.అనూరాధ, ఎంపీటీసీ సభ్యులు, వివిధశాఖల అధికారులు, పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.